విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 22, మార్చి 2024

సీపీఐ నాయకురాలి మృతికి సంతాపం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కుందుర్పి మండలం బసాపురం గ్రామానికి చెందిన సీపీఐ నాయకురాలు కాపు లక్ష్మమ్మ(80) బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. లక్ష్మమ్మ అంత్యక్రియలు గురువారం శెట్టూరు మండలం కంబాలపల్లి లో జరిగాయి. సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప, కుందుర్పి మండల కార్యదర్శి శివలింగప్ప, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వై.గోపాల్, సీపీఐ నాయకులు డి.మహాదేవ్, రవికుమార్, రఘువీరప్ప, మంజు లక్ష్మమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. బసాపురం గ్రామానికి చెందిన సీపీఐ నాయకుడు, స్వర్గీయ నాగిరెడ్డి సోదరి కాపులక్ష్మమ్మ మృతి పార్టీకి తీరనిలోటని నాయకులు అన్నారు. లక్ష్మమ్మ కుటుంబం సీపీఐకి ఎనలేని సేవలు అందించిందని, లక్ష్మంపల్లి, బసాపురం గ్రామాలకు సర్పంచులుగా పనిచేసి పేదలకి సేవలందించారని కొనియాడారు.

వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

విశాలాంధ్ర-ఉరవకొండ: అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో ఈనెల 16 నుంచి కోడ్ అమల్లోకి వచ్చింది. అధికారులు అప్రమత్తమై ఎక్కడికక్కడ చెక్ పోస్టులు,పోలీసు నిఘా ఏర్పాటు చేసి వాహనాలు తనిఖీ చేస్తున్నారు. గురువారం ఉరవకొండ మండలం బుదగవి గ్రామం సమీపంలో అనంతపురం, బళ్లారి జాతీయ రహదారిపై ఫ్లేయింగ్ స్క్వాడ్ పోలీసులు రెవెన్యూ అధికారులు తనిఖీలు చేశారు.

టీడీపీ గెలుపుకు కృషి చేయండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణములోని పోరాట కాలనీలో గురువారం బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జెసి. అస్మిత్ రెడ్డి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రతి ఇంటికి కలియ తిరుగుతూ టీడీపీ అమలు చేసే ఇంట్లో చదువుకుంటున్న ముగ్గురి పిల్లలకు అమ్మ ఒడి, సంవత్సరానికి మూడు వంట గ్యాస్ ఉచిత సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర సూపర్ సిక్స్ పథకాలను అందజేస్తామని ప్రజలకు తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి, వేయించి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు కే. నరసింహ ఆచారి తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-రాప్తాడు (రామగిరి): టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సీఎం అయితేనే రాష్ట్ర పురోభి వృద్ధి సాధ్యమని బీసీ సెల్ అధ్య క్షుడు కుంటిమద్ది రంగయ్య, మాజీ జెడ్పీటీసీ కే.రామూర్తి నాయుడు అన్నారు. రామగిరి మండలం పోలేపల్లి గ్రామంలో గురువారం బాబు షిరిడి భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటా తిరుగుతూ మినీ మేనిఫెస్టోతోపాటు సూపర్ సిక్స్ పథకాల గురించి టిడిపి ప్రభుత్వం వస్తే ప్రజలకు కలిగే లబ్ధిని భరించారు. మాజీ మంత్రి పరిటాల సునీతను భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబును సీఎంగా చేసుకుందా మని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, మాజీ ఎంపీపీ పరందామ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, మాదాపురం శంకర, ప్రభాకర, మురళి, దాదు, చంద్రప్ప, తిమ్మానాయుడు, ధర్మవరపు రమేష్, వేణు గోపాల్, వల్లూరు ప్రభాకర్, నాగేంద్ర, వీరఓబన్న పాల్గొన్నారు.

ఏప్రిల్ 22న టీసీసీ టెక్నికల్ పరీక్షలు

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: టిసిసి2024 టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (డ్రాయింగ్, టైలరింగ్ ఎంబ్రాయిడ్ లోయర్ గ్రేడ్, హైయర్ గ్రేడ్ పరీక్షలు ఏప్రిల్ 22 నుండి 25 వరకు పరీక్షలు జరగనున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి బి. వరలక్ష్మి తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్ ను ఆన్లైన్లో డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ.బిఎస్ఇ.ఏపీగవర్నమెంట్.ఇన్ వెబ్సైటులో డౌన్లోడ్ చేసుకో వచ్చు తెలిపారు. పరీక్ష కేంద్రానికి అభ్యర్థులు గంట ముందే చేరుకోవాలని, హాల్ టికెట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆధార్ కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌ను తీసుకొని పరీక్షా కేంద్రానికి హాజరు కావాలన్నారు.

హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన ఖాద్రీశుడు

విశాలాంధ్ర-కదిరి: నవనారసింహ క్షేత్రాల్లో ఒక్కటైనా శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి యేటా పాల్గుణ మాసంలో ఉత్సవాలు ఆనవాయితీగా నిర్వహిస్తారు. శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో ముక్కోటి దేవతలు శ్రీవారికి సేవలు చేయడానికి రోజుకొక వాహనంగా మారి ఉత్సవాలను జయ ప్రదం చేస్తారని ఆనవాయితీ కలదు. ఇందులో భాగంగా గురువారం శ్రీవారు హంస వాహనంపై తిరుమడా వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకంగా అలంకరణ చేసిన పల్లకిలో శ్రీవారుని ఉంచి ఆలయ ప్రధాన అర్చకులు ఏవీ నరసింహచార్యులు, పార్థసారదిచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీవారు రాత్రి తిరుమాడ వీధుల్లో విహరించిగా భక్తులు భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ కాయకర్పూరం అందచేసి మొక్కులు తీర్చుకొన్నారు. భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కలగకుండా డిఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ ఉప కమిషనర్ వెండిదండి శ్రీ నివాసరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



విశాలాంధ్ర-యాడికి : మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో గురువారం అన్నదానం చేసినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాడికి మండల కేంద్రానికి చెందిన శీలం వెంకట స్వామి 5వ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ఎస్ గోవిందమ్మ, శ్రీనివాసులు, అనూష, తదితరులు పాల్గొన్నారు.

ఏపీసీయూలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థి సదస్సు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఆంధ్ర ప్రదేశ్ కేంద్రీయ విశ్వ విద్యాలయం తెలుగు శాఖ విద్యార్థినీ విద్యార్థులలో పరిశోధన స్పృహను పెంపొందించేందుకు గురువారం వర్సిటీ ట్రాన్సిట్ క్యాంపస్లో విద్యార్థి సద స్సును నిర్వహించింది. కేంద్రీయ విశవి ద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్ఎ కోరీ విద్యార్థినీ విద్యార్థులకు శుభాశీస్సులు అందించారు. ఈ సదస్సు ప్రారంభ సమా వేశంలో విశ్వ విద్యాలయ డీన్ ఆచార్య సి. షీలా రెడ్డి మాట్లాడుతూ ఇటు వంటి కార్య క్రమాలు విద్యార్థుల్లో పరిశోధన స్పృహ కలిగించడం అభినందనీయమని ప్రశంసించారు. విద్యార్థులు పరిశోధన పట్ల జిజ్ఞాసను పెంపొందించు కోవడం ద్వారా వారిలో నైపుణ్యాలు పెరుగుతాయని వారు అభి ప్రాయ పడ్డారు. మంచి పరిశోధన ద్వారా బాధ్య తాయుత మైన సమాజం ఆవిష్కృతం అవుతుం దన్న ఆశా భావాన్ని వారు వ్యక్తం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డా. గరికిపాటి గురజాడ అధ్యక్షతన విద్యార్థులు సెమి నార్‌లో వారు ఎంఎలో ప్రాజెక్ట్ కోసం ఎంచుకొన్న అంశాలపై పత్ర సమర్పణ చేశారు. అతిథి అధ్యాపకులు డా.బత్తలఅశోక్ కుమార్ సదస్సు ఉద్దేశ్యాలను, లక్ష్యాలను వివరిం చారు. కార్యక్రమంలో ఎంఎ తెలుగు రెండు, నాలుగు సెమిస్టర్ల విద్యార్థినీ విద్యార్థులు వారే స్వయంగా సభా కార్యక్రమలను విజయవంతంగా నిర్వహించారు.

భోగేశ్వర చెన్నకేశవ ఆలయ హుండీలు లెక్కింపు

విశాలాంధ్ర-పామిడి: పామిడి పట్టణ పరిధిలోని శ్రీ భోగేశ్వర, శ్రీ చెన్నకేశవ ఆలయాల హుండీల్లోని భక్తుల కానుకలను గురువారం దేవదాయ శాఖ అధికారులు లెక్కించారు. గత సంవత్సరం డిసెంబర్ 20వ తేదీ నుంచి మార్చి21గురువారం వరకు భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించగా రూ.96,666లు వచ్చినట్లు దేవాదాయ శాఖ ఈవో కృష్ణయ్య, ఆలయ చైర్మన్ మురళీధర్ గుప్తా, తెలిపారు. గార్లదిన్నె మండలం కార్య నిర్వహణ అధికారి బి బాబు, ఆలయ అర్చకులు రాము స్వామి, చంద్రా స్వామి, అనిల్, కమిటీ సభ్యులు నారాయణమూర్తి, వెంగమాంబ, తదితర భక్తులు పాల్గొన్నారు.

నీటి సమస్యను తీర్చాలంటూ సచివాలయం ఎదుట నిరసన : సీపీఐ

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: పట్టణంలో ఉన్న 27వ వార్డులో గత కొన్ని రోజుల నుంచి వేసవికాలం వచ్చిందంటే మంచినీరు కలుషితంగా రావడం జరుగుతోందని, ఆ వచ్చే కలుషిత నీటినే ఇతర అవసరాలకి వాడుకోవడానికి సేకరించేటప్పటికీ విద్యుత్ సమస్య ఏర్పడుతోందని నీటి సమస్యను తీర్చాలని సీపీఐ పట్టణ కార్యదర్శి కొట్రేష్, వార్డు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం 27వ వార్డులో మంచి నీటి సమస్యను తీర్చి సక్రమంగా విద్యుత్ అందించాలని సీపీఐ నాయకులు, వార్డు మహిళలు సచివాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం కొట్రేష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండాకాలం వచ్చిందని, అందులోనూ రంజాన్ మాసం ప్రారంభమైందని, 2 7వార్డులో స్థానికంగా మహిళలు హిందువులు తారాతమ్యం లేకుండా రంజాన్ మాసం నిర్వహించుకుంటారన్నారు. ఇలాంటి సమయంలో విద్యుత్ కోతలతో త్రాగునీరు అందక ఇక్కడ ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. విద్యుత్ అధికారులకు, మున్సి పాలిటీ అధికారులకు, సచివాలయ అధికారులకు గత కొన్ని నెలలు నుంచి ఇక్కడ ఉన్నటువంటి సమస్యను తీర్చండి అని విన్నవించినప్పటికీ చీమకుట్టినట్టుగా అధికారులకు లేదంటు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఎవరూ పట్టించుకోనప్పటికీ 27వ వార్డు ప్రజలే ఇంటికి 100 రూపాయలు చొప్పున దాదాపు 6,000వేల వరకు పోగుచేసుకొని కరెంటు సమస్యను తీర్చుకొని సక్రమంగా నీరును అందించుకునే లాగా వారు ప్రయత్నించినప్పటికీ అధికారులు మాత్రం స్పందించక పోవడం దుర్మార్గమన్నారు. 27 వార్డులో ప్రజలతో కరెంటు పన్ను, కొళాయి పన్ను అధికారులు వసూలు చేస్తున్నప్పుడు వారికి కనీసం సమస్యలు తీర్చకపోతే వాళ్లు ఎలా విద్యుత్ పన్ను, కొళాయి పన్నులు వసూలు చేస్తారాన్నీ సిపిఐ పార్టీ తరుపున ప్రశ్నించారు. రేపటి నుండి కొళాయి పన్ను, కరెంటు పన్ను వసూలు చేసేట ప్పటికీ 27 వార్డులో వారి కరెంటు సమస్యను, నీటి సమ స్యను తీర్చి మీరు పన్నులు వసూలు చేయాలని సిపిఐ పార్టీ తరుపున అధికారులకు డిమాండ్ చేశారు. లేదంటే విద్యుత్ లైన్లను కట్ చేస్తామని, కులాయి పైపులను తొలగి స్తామంటే మాత్రం సహించే ప్రసక్తే లేదని అధికా రులకు తెలియజేశారు. వెంటనే మంచి నీరు వచ్చేలాగా చూసి కేవలం నీరు వచ్చే సమ యానికి 27 వార్డులో మాత్రమే కరెంటు పోవడం ఏంటి అని విద్యుత్‌శాఖ అధికారులను ప్రశ్నించారు. సీపీఐ పట్టణ సహా యక కార్యదర్శి నర్సింహులు, మహిళా సమైక్య నాయకురాలు మంజుల, హుస్సేనమ్మ, రామాంజినమ్మ, వన్నూరుబ్బి, 27వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఇంటికి సాగనంపుదాం

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాలు అనేక ఇబ్బందులు పడ్డాయని వచ్చే ఎన్నికలలో ఇంటికి సాగనంపుదామని మండల ఇన్చార్జి ధర్మవరపు బాలాజీ పిలుపునిచ్చారు మండలంలోని పి.కొత్తపల్లి, దొడ్డేకొట్టాల గ్రామాల్లో గురువారం సాయంత్రం బాబూ షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటా తిరుగుతూ ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికలలో పరిటాల సునీతను భారీ మెజారిటీతో గెలిపించి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని ఓడిద్దామన్నారు. చంద్రబాబును సీఎంగా చేసుకుని రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిద్దామన్నారు. రాష్ట్ర భవిష్యత్తు, పిల్లల భవిష్యత్తు, గ్రామాల అభివృద్ధి కోసం తప్పనిసరిగా టీడీపీని ఆదరించి గెలిపించాలని కోరారు. వైసిపికి చెందిన బి. శ్రీనివాసులు, శోభారాణి, వెంకటేశ్వర్లు, వనిత, తలారి ఆనంద్, లక్ష్మి, వన్నూరుస్వామి, సునీత, సాకే జనార్ధన్ తదితరులు మండల ఇంచార్జ్ బాలాజీ సమక్షంలో టీడీపీలో చేరారు. మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, గడిపూటి నారాయణ స్వామి, వడ్డే నాగేంద్ర, శశాంక్ చౌదరి, సాఫ్ట్వేర్ సుబ్బర హరికుమార్ బండి పరుశు రాం, మాజీ కన్వీనర్ చౌదరి ఉమాపతి, హరి, మాజీ జెడ్పిటిసి కుల్లాయప్ప, మాజీ కన్వీనర్లు మనోరంజని, వెంకట నారాయణ, సూర్యనారాయణ, పిల్లల వేణుగోపాల్, రైతు సంఘం రవీంద్ర రెడ్డి, ఎస్టీ సెల్ గుజ్జల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యం కోసం సిరి ధాన్యాలు మేలు

విశాలాంధ్ర-రాప్తాడు: సిరి ధాన్యాలు తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని గర్భిణీలు, బాలింతలు తినడం వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్వైజర్ హేమలత తెలిపారు. గురువారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. పోషకాహార ప్రొఫైల్ పై చర్చించడానికి పంచాయతీ స్థాయిలో పోషకాహారలోప రహిత పంచాయతీగా మార్చేందుకు చేపట్టవలసిన అంశాలపై అవగాహన కల్పించారు. అంగన్వాడి కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా సిరి ధాన్యాలను తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మెనూ ప్రకారం మంచి పౌష్టికాహారంతో పాటు, పాలు, గుడ్డు అందించాలని తెలిపారు. పుట్టినప్పటినుంచి ఐదేళ్ల పిల్లలకు పిల్లల బరువు, ఎత్తు తప్పకుండా చూడాలన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

దాహార్తి తీర్చడానికే చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని వీరాపురం గ్రామ సమీపం, అర్జాస్ స్టీల్ ప్లాంట్ ఎదురుగా కడప హైవే ప్రధాన రహదారి పక్కన గురువారము హెూప్ మిషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాచేపల్లి శ్రీదేవి, ముసలయ్య నాయుడు సమక్షం లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తాసిల్దార్ కె.ఆంజనేయులు పాల్గొని రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు మనిషికి ప్రాణాధారం అయితే మంచి మనసుతో ఎదుటివారి దాహాన్ని తీరిస్తే అదే మనకు మంచి చేకూరుస్తుందన్నారు. ఇలాంటి చలి వేంద్రం ఏర్పాటు చేయడం వలన ఒకరి దాహం తీర్చబడిన వీరు కష్టానికి తగిన ఫలం పొందినట్టే అని అన్నారు. సమాజ సేవలో ఇలాంటి పనులు చేయడం హర్షించదగ్గ విషయం అని చెప్పారు. చాలామంది తమకు ఉన్నదాంట్లోనే సమాజానికి ఎలా మేలు చేయాలో అని ఆలోచిస్తూ ఉంటారు. అలాంటి వారిలో ఈ కుటుంబం ఇంకా ఎన్నెన్నో మంచి పనులు చేపట్టి సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలని సూచించారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు రాయదుర్గం పట్టణం నందు కవాతు నిర్వహించారు. ళ్యాణదుర్గం డిఎస్పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో రాయదుర్గం అర్బన్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. పట్టణంలోని బాల గంగాధర్ తిలక్ స్కూల్, బళ్ళారి రోడ్,వినాయక సర్కిల్, తేరు బజార్, మొళకా ల్మూర్ రోడ్,లక్ష్మి బజార్ మీదుగా కేంద్ర సాయుధ బలగాలు, రాయదుర్గం పోలీస్ వారు, రాయదుర్గం రూరల్ సర్కిల్ పరిధిలోని స్టేషన్ సిబ్బంది అందరూ గురువారం సాయంత్రం 5గంటలనుండి శాంతి నగర్, బాలగంగాధర్ తిలక్ స్కూల్ దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లాగ్మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గంలో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎలాంటి సంఘటనలు జరగకుండా అన్ని పార్టీల నాయకులు ప్రజలు సహకరించాలని పోలింగ్ రోజున ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని ఆయన పట్టణ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు రాజేంద్ర బాబు మండలాల సబ్ ఇన్స్పెక్టర్లు పోలీసులు కేంద్ర సాయుధ పోలీసులు పాల్గొన్నారు.

పుట్టుకతో వచ్చు లోపాలపై అవగాహన

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రపంచ పుట్టుకతో వచ్చు లోపాల మాసోత్సవంలో భాగంగా రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం జిల్లా కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ జి నారాయణస్వామి ఆధ్వర్యంలో గురువారం జిల్లా త్వరిత చికిత్స కేంద్రం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు ప్రపంచ డౌన్ సిండ్రోమ్ డే నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన డౌన్ సిండ్రోమ్ అనే వ్యాధితో ఉన్న పిల్లలకు వారి తల్లిదండ్రులకు డౌన్ సిండ్రోమ్ లక్షణాలు తీసుకోవలసిన నివారణ చర్యలు గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పిల్లలచేత పెయింటింగ్, డ్రాయింగ్ డాన్సింగ్ మొదలగు కార్యక్రమాలు నిర్వహించడమైనది. డిఈఐసి నందు పిల్లలకు స్క్రీనింగ్ మరియు రక్త పరీక్షల అనంతరం స్పీచ్ తెరఫీ, దంత చికిత్సలు ,ఫిజియోథెరపీ, దంత చికిత్సలు నిర్వహించడమైనది. సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు అనుమతితో అవసరమైన వారికి 2డి ఈకో మరియు థైరాయిడ్ ప్రొఫైల్ రక్త పరీక్షలు ఉచితంగా చేయించడమైనది. చిన్న పిల్లల వైద్యులు శ్రీవిద్య మెడికల్ ఆఫీసర్ మల్లీశ్వరి,దంత వైద్యులు ముత్యాలమ్మ, స్పీచ్ తెరపిస్ట్ చంద్రకళ సైకాలజిస్ట్ సుందర్రాజు మేనేజర్ రజిత మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అధికార పార్టీ దౌర్జన్యాలపై దృష్టి పెట్టండి : మాజీ మంత్రి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: ఎన్నికల ప్రచారంలో వైసిపి నాయకుల దౌర్జన్యాలు కనిపిస్తే వెంటనే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గ టీడీపీ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్య నాయకులతో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇకనుంచి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా ప్రచార కార్యక్రమానికి మనకు చాలా సమయం దొరికిందని.. ఇక ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ఉండి ప్రచారం నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా బాబు సూపర్-6, శంఖారావం తదితర కార్యక్రమాల నిర్వహణ గురించి కొన్ని సూచనలు చేశారు. ఎక్కడ ప్రచారం నిర్వహించిన కచ్చితంగా స్థానికంగా ఉన్న ఎన్నికల అధికారి నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండడంతోపాటు ఆన్‌లైన్ పోర్టల్ వివరాల గురించి వివరించారు. ప్రచారంలో ఎన్నికల కమిషన్ సూచించిన నియమాలను మనం కచ్చితంగా పాటించాలన్నారు. అదే సమయంలో అధికార పార్టీ నాయకులు చేసే కార్యక్రమాలపై కూడా దృష్టి పెట్టాలన్నారు. అధికారులు ప్రభుత్వ సిబ్బంది ఎవరైనా వైసిపి తరఫున ప్రచారంలో పాల్గొంటే వాటి గురించి ఆధారాలతో ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ నియోజకవర్గం చీకలగురికి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందని నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆ గ్రామ సర్పంచ్ పద్మావతి తాగు నీటి సరఫరా అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఉరవకొండలోని ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈ అంజుమన్ సఫ్రీన్ కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యపై వివరించారు. గత అనేక రోజులుగా తాగు నీటి సమస్య నెలకొన్నప్పటికీ అధికారులు ఎందుకు స్పందించడం లేదని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు.

ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వేస్టేషన్‌లలో క్షుణ్ణంగా సోదాలు

విశాలాంధ్ర - అనంత పురం, వైద్యం: సార్వ త్రిక ఎన్నికలను పురస్కరించుకుని గురు వారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మేరకు విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లాలో మోహరించిన కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లాలోకి మరియు పట్టణాలలోకి ప్రవేశించే మార్గాల్లో చెకింగులు కొనసాగుతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో జల్లెడపట్టారు. అంతేకాకుండా... రహదారులు, ప్రధాన కూడళ్లలో వెళ్తున్న బస్సులు, లారీలు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు... ఇలా ఏ వాహనాన్ని వదలకుండా తనిఖీలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు, నగలు, ఇతరత్రా సొత్తులపై నిఘా వేశారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని ఇదివరకే ప్రజలకు సూచించిన విషయం తెలిసిందే.

వైఎస్సార్ విగ్రహం కూల్చివేసిన వారిపై కేసు నమోదు

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం: స్థానిక చంద్రబాబు కొట్టాలలోని ప్రధాన రహదారిపై ఉన్న దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు నిన్న రాత్రి పొద్దుపోయాక కూల్చివేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే నాల్గవ పట్టణ సి.ఐ ఆర్. ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఈ రోజు ఉదయం ఘటనా స్థలానికి వెళ్లారు. విగ్రహం కూల్చివేత ఘటనపై ఆరా తీశారు. కూల్చివేత సమయంలో ప్రత్యక్షంగా చూసిన వ్యక్తుల కోసం పరిసర ప్రాంతంలో విచారించారు. ఈ ఘటనపై నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని తేల్చే పనిలో నిమగ్నమయ్యారు. రాజకీయ పార్టీలు లేదా గ్రూపుల మధ్య విద్వేషాలు, అలజడులు సృష్టించే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని సిఐ ఆర్ ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు.

దీవెనలు అందుకున్న ప్రభుత్వ విద్యా సలహాదారు

విశాలాంధ్ర-శింగనమల: గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామంలో తాతార్యారూఢ స్వామి జీవ సమాధి కావడంతో ప్రతి ఏటా గ్రామస్తుల ఆధ్వర్యంలో తిరుణాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా తాతయ్యస్వామిని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, శింగనమల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శింగనమల నియోజకవర్గంలో ప్రజలు అందరు సుఖ సంతోషాలతో పాడి పంటలతో సమృద్ధిగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 22, మార్చి 2024

బెస్ట్ యూనివర్సిటీలో ఘనంగా అంతర్జాతీయ అటవీ దినోత్సవం

విశాలాంధ్ర – గోరంట్ల: భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్శిటీలో మార్చి 21న అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, వైస్ ఛాన్సలర్ డా.ఎస్ఎస్ బిలిగి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, ప్రకృతిని, అడవులను సంరక్షించడానికి, భవిష్యత్తు తరాలకు బాధ్యతాయుతంగా అందించడానికి వారు తీసుకున్న అద్భుతమైన ప్రతిజ్ఞకు కట్టుబడి జీవించాలని వారిని ఉద్బోధించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అటవీ విస్తీర్ణాన్ని పెంపొందించడానికి అటవీ విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని ఎలా ఉపయోగించుకోవాలో ఆయన నొక్కి చెప్పారు. చెట్ల పెంపకం ప్రచారాలు, అటవీ ఉత్పత్తుల ప్రదర్శనలు, ప్రతి చెట్టును రక్షించడానికి వినూత్న సాంకేతికతతో కూడిన నమూనాలు వంటి అటవీ సంరక్షణను ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలు కార్యకలాపాలు నిర్వహించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల వారికి సమన్యాయం చేయడమే వైసీపీ లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర–ధర్మవరం: రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేయడమే వైసీపీ ప్రభుత్వం ముఖ్య లక్ష్యం అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వగృహంలో పదవ వార్డుకు చెందిన 30 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్ఆర్సిపి లోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అందరికీ పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, పదవ వార్డ్ కౌన్సిలర్- పెనుజూరు నాగరాజు, పదో వార్డ్ ఇంచార్జ్ కృష్ణాపురం జమీర్, కృష్ణాపురం సహిన్స లా ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయని సంక్షేమ పథకాలను నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించడం జరిగిందని, ఇందులో భాగంగా నియోజకవర్గంలోని 4 మండలాలకు నవరత్నాల పథకాల పేరుతో అన్ని వర్గాల వారికి, కులాలకు అతీతంగా అర్హులైన వారందరికీ కూడా అందించడం జరిగిందని తెలిపారు. పార్టీ అభివృద్ధికి ప్రతి నాయకుడు, కార్యకర్తలు, పార్టీలో చేరిన వారందరూ కృషి చేయాలని, సైనికుల్లా పనిచేసినప్పుడే పార్టీ అభివృద్ధితోపాటు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు నాయకులు పాల్గొన్నారు.

మామిడి చెట్లకు నిప్పు పెట్టిన దుండగులు

విశాలాంధ్ర–పరిగి: పరిగి మండలం భారతీయ జనతా పార్టీ మండల కన్వీనర్ వాల్మీకి బద్రీనాథ్ కి చెందిన 26 మామిడి చెట్లకు గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టినట్లు బాధితుడు పేర్కొన్నాడు. ఈ సందర్భంగా బాధితుడు బద్రీనాథ్ మాట్లాడుతూ 2014 నుండి 2019 ఎన్నికలు అయిపోయే అంతవరకు తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగానని పార్టీ విజయానికి శాయ శక్తుల కృషి చేశానని, తదనంతరం పార్టీలో వేధింపులకు గురై సరైన గుర్తింపు లేక పోవడం వలన తాను భారతీయ జనతా పార్టీలో చేరానని తెలిపారు. అనంతరం ప్రజా సమస్యల పట్ల ఎన్నో పోరాటాలు చేశానని, తన ఎదుగుదలను ఓరువలేని కొంతమంది దుర్మార్గులు దురుద్దేశపూర్వకంగా తనని ఎదుర్కొనే ధైర్యం లేక తనకు చెందిన 26 మామిడి చెట్లకు నిప్పు పెట్టి కాల్చివేయడం హేయమైన చర్యని, దీనిపై పోలీస్ అధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌కు షోకాజ్ నోటీస్ జారీ

విశాలాంధ్ర–గుడిబండ: గుడిబండ మండల పరిధిలోని రాళ్ళపల్లి గ్రామానికి ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ కు ఎంపిడిఓ బంగారమ్మ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కల్లురొప్పం గ్రామంలో వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప నిర్వహించిన పార్టీ కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు ఆధారాలు అందడంతో ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున పార్టీ ప్రచార కార్యక్రమాలలో ఎలా పాల్గొంటారని ప్రశ్నిస్తూ ఇందుకు సంబంధించి ఒక రోజులోగా సంజాయిషీ ఇవ్వాలని లేనియెడల ఎన్నికల నియమావళి ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ బంగారమ్మ తెలిపారు.

తాగు నీటి సమస్యలతో తల్లడిల్లుతున్న గ్రామస్తులు

విశాలాంధ్ర–ధర్మవరం: మండల పరిధిలోని నేలకోట పంచాయతీలోని బిల్వంపల్లి గ్రామంలో త్రాగునీరు సరఫరా సరిగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు గ్రామస్తులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 15 రోజులుగా గ్రామానికి త్రాగునీరు అందించే బోర్లు ఎండిపోవడంతో నీరు ఆరా కొరగా వస్తున్నాయని వారు బాధను వ్యక్తం చేశారు. అంతేకాకుండా నీటి కోసం మహిళలు గ్రామంలోని నీళ్ల ట్యాంకుల వద్ద గంటలు తరబడి నిరీక్షించిన కూడా నీరు రావడంలేదని వాపోయారు. అధికారులు గాని నాయకులు గాని పట్టించుకోకపోవడంతో మా సమస్య తీర్చేవారు లేరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలం ఉండడంతో నీటి కొరకు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, ప్రతి వేసవికాలం ఇలాగనే మా సమస్యలు అపరిష్కృతంగా ఉంటున్నాయని తెలిపారు. కావున అధికారులు నీళ్ల ట్యాంకులతో మా గ్రామానికి నీరు సరఫరా చేసి, తమ దాహార్తిని తీర్చాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. అట్లు లేనియెడల బిందెలతో ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.

జీవనోపాదుల ద్వారానే మహిళలకు ఆర్థిక స్వావలంబన

విశాలాంధ్ర–తనకల్లు: జీవనోపాదుల ద్వారానే మహిళలకు ఆర్థిక స్వభావం మన చేకూర్చి వారిని మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ఇఫ్కో సంస్థ లక్ష్యమని సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలోని హరిజనవాడతో పాటు కోటపల్లి బొంతలపల్లి చీకటి మాన్ పల్లి గందోడువారిపల్లి బాలసముద్రం కొక్కంటి క్రాస్ తదితర గ్రామాల్లో సంస్థ ఆధ్వర్యంలో సబ్సిడీ ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా అడ్మిన్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాల్లో స్వయం అభివృద్ధి సంఘాలను ఏర్పాటుచేసి ఎంపిక చేసి వారికి జీవనోపాదులపై అవగాహన కార్యక్రమాలు చేపట్టి వివిధ రకాల వస్తు ఉత్పత్తి పరిశ్రమల స్థాపనకు సహకారం అందించి వారు ఆర్థికంగా ఎదిగి అభివృద్ధి దిశగా పెంపొందించడమే సంస్థ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ సుంకన్న, డిపిఆర్ఓ జయన్న, మండల ఎగ్జిక్యూటివ్ నరసింహులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం

విశాలాంధ్ర–గోరంట్ల: మండలంలోని బూదిలి వాండ్లపల్లి గౌని వారి పల్లి గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో ఐసీడీఎస్ సీడీపీవో ఆదేశాల మేరకు గురువారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు అన్ని అంగన్వాడీ సెంటర్లలో నిర్వహిస్తున్న పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పిల్లలు గర్భవతులు బాలింతలు వస్తా పోషణస్థితిని మెరుగుపరచడంపై జరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి తెలిపారు. ఈ సందర్భంగా గర్భవతులు బాలింతలు యొక్క పోషణ స్థితిని, పిల్లల పెరుగుదల రక్తహీనత పోషకాహార లోపం, పోషకాహార లోపాలను నిర్మూలించేందుకు రక్తహీనతను తగ్గించేందుకు తక్కువ బరువుతో పుట్టే నవజాత శిశువులను అరికట్టేందుకు మహిళల్లో మరియు కిషోర్ బాలికల్లో రక్తహీనతను తగ్గించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సులోచన, లీలావతి, భువన ,ఎమ్మెస్ కే భాగ్యమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాలి బూడిదైన గడ్డివాములు – సుమారు రూ.2 లక్షల ఆస్థి నష్టం

విశాలాంధ్ర–గోరంట్ల: గుర్తుతెలియని వ్యక్తులు మూడు గడ్డివాములకు, మొక్కజొన్న పంట సమీపంలో నిప్పు పెట్టిన సంఘటనలో మండల పరిధిలోని శిరగంవాండ్లపల్లి వద్ద చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు గోరంట్ల పంచాయతీ పరిధిలోని సిరగం వాండ్లపల్లి గ్రామ నివాసులైన నరసన్న గారి వెంకట శివ, బోయ నరసమ్మ కుమార్తె బోయ గంగ రత్న గ్రామ సమీపంలో వేసుకున్న మొక్కజొన్న గడ్డి, వరిగడ్డి మూడువాములు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశ పూర్వకంగా గురువారం తెల్లవారుజామున గడ్డివాములకు నిప్పు పెట్టడంతో దాదాపు పది బండ్లు గడ్డి అంతా అగ్నికి ఆహుతై దగ్ధమైనట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటశివ కు చెందిన మొక్కజొన్న గడ్డి 4 బండ్లు, వరిగడ్డి రెండు బండ్లు, గంగరత్నకు చెందిన మూడు బండ్లు మొక్కజొన్న గడ్డి,రెండు బండ్లు ఒరిగడ్డి పూర్తిగా కాలిపోయింది. గడ్డివాములు అగ్నికి కాలి బూడిదవడంతో దాదాపు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని, గడ్డివాములకే కాకుండా ఇంకొక చోట మొక్కజొన్న పంట సమీపంలో అగంతకులు నిప్పు పెట్టారని, ప్రమాదవశాత్తు కొంతవరకు కాలేసరికి స్థానిక ప్రజలు తెలుసుకుని ఆర్పి వేయడం వల్ల మొక్కజొన్న చేలు అగ్నికి ఆహుతి కాకుండా నిలవరించగలిగామని,లేదంటే దాదాపు రెండు ఎకరాలు మొక్కజొన్న చేలు అగ్నికి ఆహుత య్యేదని బాధితులు తెలిపారు. గడ్డివామికి నిప్పు పెట్టిన విషయాన్ని పుట్టపర్తి ఫైర్ స్టేషన్ కు స్థానికులు సమాచారమిచ్చారు. వెంటనే అగ్నిమాపక యంత్రంతో ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రతి సంవత్సరము ఈ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివాములకు నిప్పు పెట్టడం ప్రతి సంవత్సరం జరుగుతూనే ఉంది. ఇది ఉద్దేశపూర్వకంగానే పెడుతున్నారని స్థానిక గ్రామ ప్రజలు వాపోతున్నారు. పశువుల మేతకు నిప్పు పెట్టడం పైశాచిక చర్యఅని,ఇది మంచి పద్ధతి కాదని ఏదైనా కక్షలు కార్పన్యాలు ఉంటే ముఖాముఖిగా చూసుకోవాలని, ఇలా పిరికితనంతో ఇలా చేయడం మంచి పద్ధతి కాదని, ఈ సంఘటనపై స్థానిక పోలీస్టేషన్లో కంప్లైంట్ ఇచ్చామని బాధితులు తెలిపారు. ఏదిఏమైనా ఇలాంటి చర్యలు పాల్పడే వారిని, ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని బాధితులు తెలిపారు.

రాష్ట్రాభివృద్ధి, పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయం

విశాలాంధ్ర–కదిరి: రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయమని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిబి.ఎస్ మక్బూల్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎర్రదొడ్డి గ్రామపంచాయతీలో ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రదొడ్డి గ్రామ పంచాయతీలో ప్రజలకు ఏ సమస్య ఉన్నా తనను నేరుగా కలవాలని ఏ సమస్య తన దృష్టికి తీసుక వస్తే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.జగనన్న ఇచ్చిన మేనిఫెస్టోలో 99శాతం హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్య మంత్రికి దక్కుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం మరో నాలుగు రోజుల్లో నవరత్నాల కంటే మెరుగైన మేనిఫెస్టోని జగనన్న విడుదల చేయనున్నారని తెలిపారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి ఘన విజయం సాధించే విధంగా దీవెనలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇన్చార్జ్ లింగాల లోకేశ్వర రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లింగాల మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్

విశాలాంధ్ర–తలుపుల: రాష్ట్రంలోని పేదల కోసం పోరాడుతూ పెత్తందారులతో యుద్ధం చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న నన్ను ఆదరించి, ఆశీర్వదించండి కదిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కోరారు. గురువారం మండల పరిధిలోని వేపమానిపేట పంచాయతీలో గంజివారి పల్లి, బోయపల్లి, కొత్త పూలవాండ్ల పల్లి, గుర్రంగుండ్లవారి పల్లి గ్రామాలలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన న్నను రెండో సారి ముఖ్య మంత్రిని చేసుకోవాలి నియోజక వర్గంలో అభివృద్ధి జరగాలంటే వైసీపీ గెలిపించండి. రాష్ట్రాభివృద్ధి నిరోధ కులతో నిరంతరం పోరాడుతున్న సంక్షేమ ప్రదాత జగనన్నకు మన మందరం అండగా నిలబడాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, జడ్పీటీసీ గిరిధర్ రెడ్డి, ఎంపీపీ రఫీ నాయక్, కన్వీనర్ ఫయాజ్, సేవా దళ్ కార్యదర్శి డీకే బాబు, అవుల వివేకానంద రెడ్డి, ఎంపీటీసీ రఘురాములు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలు ప్రశాంతమైన జీవితమును కొనసాగించాలి : సీఐ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర–ధర్మవరం: ప్రజలందరూ ప్రశాంతమైన జీవితమును కొనసాగించాలని, చట్ట విరుద్ధమైన పనులకు స్వస్తి పలికినప్పుడే సుఖవంతమైన జీవితం లభిస్తుందని వన్టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేశవనగర్లో ఫుట్ పెట్రోలింగ్ను నిర్వహించారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ తనిఖీలు నిర్వహించారు. అనంతరం కొత్త వ్యక్తులు, పాత వ్యక్తులు ఎవరైనా ఉన్నారా? అన్న కోణంలో కూడా వారు పరిశీలించారు. అదేవిధంగా సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అక్కడ ఉన్న పోలింగ్ బూత్ కేంద్రాలను వారు పరిశీలించారు. అక్కడ వసతి ఎలా ఉంది, ఓటర్లకు అనుకూలంగా ఉందా, లేదా, అన్న విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేశవ నగర్ లో కొత్త వ్యక్తులు గాని, కొత్త వాహనాల గాని, అనుమానాస్పదంగా ప్రజలకు అగుపడితే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని అక్కడి ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునే అవకాశం ఉందని, పోలీస్ శాఖ ద్వారా అన్ని ఏర్పాటు పూర్తి చేయడం జరిగిందని, ప్రజలు స్వేచ్ఛగా వచ్చి తమకు అనుకూలమైన బూత్ కేంద్రాలలో ఓటు హక్కును వినియోగించు కోవాలని తెలిపారు. వార్డుల్లోసమస్యలున్న యెడల శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని పరిష్కరిస్తామన్నారు. ఎస్సై శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిరుద్యోగ నిర్మూలన, మహిళలకు భద్రత టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర–గోరంట్ల: గోరంట్ల మండల కేంద్రంలోని గుంతపల్లి నిషా గార్మెంట్ పరిశ్రమ వద్ద ఉపాధి పొందుతున్న మహిళలతో సమావేశం పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సాధికారత, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని , మన ప్రాంతం మరింత పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంతోనే సాధ్యమని మహిళలకు మరింత ఉపాధి కల్పిం చాలని ఉద్దేశంతో ఇటీవల మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కియా పరిశ్రమ వద్ద రా కదలిరా బహిరంగ సభ వేదిక వద్ద పెనుకొండ నియోజకవర్గానికి గార్మెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశ పెడుతున్నామని, మహిళలకు పెద్ద పీట వేశామని 18 నుండి 59 సంవత్సరాలలోపు మహిళలకు ప్రతినెల రూ.1500 , ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, కుటుంబానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తారని కావున వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని చేసుకుంటేనే మన ప్రాంతం పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందని తద్వారా నిరుద్యోగ సమస్య ఉండదని పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ తెలియ జేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ నియమ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర–తలుపుల: స్థానిక తలుపుల తహశీల్దార్ కార్యాలయం నందు గురువారం తహశీల్దార్ రామకుమారి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం సంబంధించిన వివిధ శాఖల ఉద్యోగులు వాలంటీర్లు ఎన్నికల నియమ నిబంధనలో పాటించాలని సూచించారు. కోడ్ నియమ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

అనాధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర–ధర్మవరం: ప్రతి వ్యక్తి తన పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యులతో, బంధువులతో, స్నేహితులతో జరుపుకోవాలని సాధారణ విషయమే అవుతుంది. కానీ తన జన్మదిన వేడుకను అనాధాశ్రమంలో చేసుకొని, వారి ఆశీస్సులు పొందితే అది సేవా, దైవ మార్గంలో ఉంటుంది. ఇందులో భాగంగానే యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు, బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ అధ్యక్షుడు, ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ సెట్టిపీ జయ చంద్రారెడ్డి తన జన్మదిన వేడుకలను మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలోని అనాధాశ్రమంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ గల అనాధ ఆశ్రమంలోని వృద్ధులకు తన వంతుగా వస్త్ర దానముతో పాటు అన్నదానం చేసి మానవతా విలువలను పెంచేలా చేశారు. ఇప్పటికే జై చంద్రారెడ్డి అనేకమంది నిరుపేదల కుటుంబాలను ఆదుకుంటూ ఆర్థికంగా చేయూతను కూడా అందించడం జరిగింది. తదుపరి వందలాది మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో రాణించేలా ఎంతో కృషి చేయడం జరిగింది. నా పుట్టినరోజు వేడుకలను అనాధాశ్రమంలో జరుపుకోవడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వారు తెలిపారు.

గర్భవతులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర–ధర్మవరం: గర్భవతులు అందరూ కూడా తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ఎప్పటికప్పుడు వైద్యుల చేతుల మీదుగా తగిన చెకప్పులు, వైద్య చికిత్సలు చేసుకోవాలని సిడిపిఓ- లక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా దుర్గా నగర్ సెక్టార్ పరిధిలోని శివాలయము నందు సూపర్వైజర్ అరుణమ్మ, కొత్తపేట యూ పి హెచ్ సి డాక్టర్ ప్రియాంక, యు పి హెచ్ సి హెల్త్ సూపర్వైజర్ మారుతి కుమార్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక సిడిపిఓ లక్ష్మీలు మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు, పిల్లల తల్లులు ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వెయ్యి రోజుల సంరక్షణ గూర్చి వారు వివరించారు. అదేవిధంగా పోషక ఆహారం గూర్చి వారికి తెలియజేశారు. గర్భిణీలు గర్భ సమయములో తీసుకోవలసిన జాగ్రత్తలు బాలింతలకు కావలసిన ఆహారం బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు తల్లి బిడ్డ తీసుకోవలసిన ఆహారం గురించి పాటించాల్సిన పరిస్థితి గురించి అలవాట్లు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్ మారుతి కుమార్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య చికిత్స శిబిరంను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర–ధర్మవరం: పట్టణములోని తొగటవీధిలోగల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణముందు ఈనెల 24వ తేదీ ఆదివారం రోజున నిర్వహించబడే 97వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం కోశాధికారి, గౌరవ అధ్యక్షులు దాసరి వెంకటేశులు అధ్యక్ష, కార్యదర్శులు బివి. రమణ, బండి నాగరాజు, సిరివెళ్ల రాధాకృష్ణ, మామిళ్ళ అశ్వత్ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరము ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. వృద్ధులు, పేద ప్రజలు విద్యార్థులు ఏ వయసులో వారైనా సరే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యమును కాపాడుకోవాలని తెలిపారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా ఒక నెలకు సరిపడు మందులను కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు చింతా లక్ష్మీనరసమ్మ, కీర్తిశేషులు చింతా రామకృష్ణా జ్ఞాపకార్థం వీరి కుమారులు చింతా వెంకట రంగయ్య అండ్ చింతా కృష్ణమూర్తి నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా ప్రముఖ వైద్యులైన డాక్టర్ వివేక్ కుల్లాయప్ప- దంత వైద్యులు, డాక్టర్ వెంకటేశ్వర్లు-చిన్న పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ సాయి స్వరూప్- జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్, డాక్టర్ జై దీపు నేత- గ్యాస్ట్రో అండ్ లాప్రోస్క సర్జన్) మంచి వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి కూడా తెలపడం జరుగుతుందని తెలిపారు. కావున పట్టణ, గ్రామీణ ప్రాంత పేద ప్రజలు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మేము సిద్ధం.. మా బూత్ సిద్ధంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

విశాలాంధ్ర–గుడిబండ: గుడిబండ మండల పరిధిలోని మోపురుగుండు గ్రామంలో మేము సిద్ధం మా బూత్ సిద్ధం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ కరుణాకర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలకప్ప పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి చూసి నన్ను ఆశీర్వదించాలని కోరారు, జడ్పిటిసి భూతరాజు, ఒక్కలిగా కార్పొరేషన్ చైర్పర్సన్ నళిని, జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 22, మార్చి 2024

ఎన్ని కూటములు జతకట్టిన వైసీపీదే విజయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీలో తమను ఓడించాలని కూటమి కట్టారని తమ చేసిన అభివృద్ధి పనులే తమని గెలిపిస్తాయని పుట్టపర్తి ఎమ్మెల్యే డి. శ్రీధర్ రెడ్డి తెలిపారు. గురువారం కొత్తచెరువులో కొండకింద కాలనీ, కమ్మ పాలెం, వడ్డెర కాలనీలో, పుట్టపర్తి రోడ్డు, బీసీ కాలనీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పార్టీలకు కులాలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించారన్నారు. సచివాలయాల నెలకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఇంటి వద్దకే పింఛను వివిధ రకాల సర్టిఫికెట్లను అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో జాతీయ రహదాలను కూడా తీసుకొచ్చామన్నారు. అర్హు లైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు అందించడం జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యేగా అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాను అన్నారు. చెప్పిన వాగ్దానాలు అన్నిటిని నెరవేర్చడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీ గాయత్రి రెడ్డప్పరెడ్డి, జడ్పిటిసి గంగాదేవి శంకర్, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాధా నాగరాజు ,వైసిపి నాయకులు పాదయాత్ర వాల్మీకి శంకర్, సూరి, ఎల్లప్ప, శ్రీనివాసులు, ప్రభావతమ్మ, కృష్ణమూర్తి, సోము, అశోకు, మధు, అంగడి సత్తి, సోమశేఖర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, టౌన్ కన్వీనర్ ముద్దల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన బార్ అసోసియేషన్ ఎంపిక

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ బార్ అసోసియేషన్ 2024-25 ఎన్నికలను గురువారం సీనియర్ న్యాయవాదులైన ఆబుబక్కర్, నరేందర్ రెడ్డి, వినోద్ నాయక్, ఆధ్వర్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి అనుగుణంగా ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షులుగా మదన్మోహన్ రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ గా మోహన్ నాయక్ ,సెక్రటరీగా శరత్ బాబు, జాయింట్ సెక్రటరీగా వైసి అశ్వత్ నారాయణ ,ట్రెజరర్ గా రాజేష్ నాయక్, లైబ్రరీ సెక్రటరీగా విశ్వనాథ నాయక్ ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా దయానంద రెడ్డి, నాగార్జున, ధర్మేందర్ రెడ్డి, కృష్ణమూర్తి, శ్రీనివాసులను, ఎంపిక చేసినట్లు ఎలక్షన్ ఆఫీసర్లు తెలిపారు. నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎంపికైన వారిని తోటి న్యాయవాదులు అభినందనలు తెలుపుతూ పూలహారాలతో సన్మానించారు అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఏజిపి భాస్కర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి ,లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు అందుకున్న ఆలయాలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయంలో గురువారం సందర్భంగా అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ పూలలతో చేసిన అలంకరణ భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. గురువారం రాఘవేంద్ర స్వామికి ప్రీతి అయిన రోజు సందర్భంగా విశేష పూజలను కూడా అర్చకులు నిర్వహించారు. ఆలయ కమిటీ, దాతలు భక్తాదుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించబడ్డాయి. ఈ కార్య క్రమంలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. షిరిడి సాయిబాబా దేవాలయంలో... పట్టణములోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం సందర్భంగా అర్చకులు బాబాకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. వివిధ పూలమాలలతో బాబాకు అలంకరించిన వైనం భక్తాదులను ముక్తుల్ని చేసింది. అదేవిధంగా షిరిడీలో జరిగే సాంప్రదాయ పద్ధతిలో సాయంత్రం నుండి రాత్రి వరకు అర్చకులు పూజలు వివిధ పద్ధతులతో, స్వామివారికి వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ అనునిత్యం పూజలు నిర్వహించబడతాయని, ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, గురువారం మాత్రం ప్రత్యేకంగా పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం విశేషంగా ఉంటుందని తెలిపారు. మొత్తం మీద భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు.

దిగువ గూటిబైలు గంగమ్మ గుడికి మైక్ సెట్ విరాళం

విశాలాంధ్ర-ఎన్పీ కుంట: మండల పరిధిలోని గూటిబైలు పంచాయతీలోని దిగువ గూటి బైలు గంగమ్మ గుడికి గురు వారం బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్జాన్ మైక్ సెట్ ను విరాళం అందించారు. ఈ సందర్భంగా బాబ్జాన్ మాట్లాడుతూ దిగువ గూటిబైలు కు చెందిన గ్రామస్తులు తమ గ్రామంలోని గంగమ్మ గుడికి మైక్ సెట్ అందించాలని కోరగా వెంటనే అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి ఆలయానికి మైక్ సెట్ వితరణ చేయడం జరిగిందన్నారు. గత కొద్ది రోజులుగా గుడిలో మైక్ లేక పండుగలకు, వారాలకు భజనలు చేసుకోవడానికి మైక్ లేక ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థులు అడగగా వారి కోరిక మేరకు సేవా భావంతో తన వంతుగా గుడికి మైక్ సెట్ విరాళంగా అందజేశానన్నారు. గ్రామానికి విచ్చేసిన బాబ్జాన్‌కు గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి సమాచార చట్ట హక్కు జిల్లా కన్వీనర్ జయరాములు, వెంకట రమణ, మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ చాంద్ బాష, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కందికుంట

విశాలాంధ్ర-తలుపుల: మండలం పరిధిలో ఉన్న సబ్బనగుంత పల్లి గ్రామంలో ప్రతి ఇంటి తలుపు తడుతు ఓటర్స్ ని అప్యాయంగా పలకరిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు వారు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ భవిష్యత్ గ్యారెంటీ మినీ మేనిఫెస్టో ఆరు అంశాలను ప్రజలకు వివరిస్తూ ఈ ఎలక్షన్‌లో టీడీపీకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరిన కదిరి తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ కోరారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి అభివృద్ధి సాధ్యమని టిడిపి మండల కన్వీనర్ బలరామిరెడ్డి అన్నారు మండలంలోని శ్రీధర్లగట్ట గ్రామంలో గురువారం బాబు షురిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కా లవ శ్రీనివాసులకు ఓటు వేసి గెలిపించాలన్నారు గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ప్రతి గడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకొస్తే ప్రతి ఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలు అందుతాయి అని వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిప్పేస్వామి రవిచంద్ర మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానమవుతుంది

విశాలాంధ్ర-ధర్మవరం: రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని కన్నా వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను రక్త బంధం ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసి కొన్ని సంవత్సరాలుగా రక్తం అవసరమైన వారికి రక్త దాతల ద్వారా రక్తాన్ని ఇప్పించడం జరుగు తోందని తెలిపారు. రక్తదానం చేయుటలో అపూహాలుకు తావు ఇవ్వరాదని తెలిపారు. రక్త దాతలు ఇచ్చే రక్తం ఎంతోమంది ప్రాణాలను నిలబడతాయని, అంతేకాకుండా గర్భిణీలకు పునర్జన్మను ఇచ్చిన వారు అవుతారని తెలిపారు. రక్తదానమును నిర్ణీత గడవులలో మాత్రమే ఇవ్వాలని తెలిపారు. నేడు మా రక్త బంధం ఆర్గనైజేషన్ ద్వారా ఇప్పటికే వేలాదిమందికి రక్తదానం ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా ప్లేట్ లెట్స్ తగ్గిన వారికి కూడా మా ఆర్గనైజేషన్ తరపున వందల సంఖ్యలో దాతలు రూపంలో ఇవ్వడం జరిగిందనీతెలిపారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా అవసరమైన చోట రక్తదాన శిబిరాలు నిర్వహించి, రక్త దాతల ద్వారా ఎంతో మందికి రక్తాన్ని అందించే కార్యక్రమం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. రక్తదానం వెలకట్టలేనిదని, ప్రాణ దాతతో సమానమని, ఇందుకు అన్ని కులాలు సమానమని తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేయుట ను అలవర్చుకొని మరొకరికి ప్రాణదానం చేసినప్పుడే మానవతా విలువలు పెరుగుతాయని తెలిపారు. రక్తదానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకొని రక్తదాన ఉద్యమానికి అందరూ శ్రీకారం చుట్టాలని తెలిపారు. రక్తదానం ఇవ్వటములో పేద ధనిక అనే తేడా ఉండదని, కేవలం మనిషికి, ఓ మనిషికి సహాయం చేయుటే అని తెలిపారు. రక్తదానం దైవ సేవతో సమానమని ప్రతి ఒక్కరూ గ్రహించిన నాడే సుఖవంతమైన జీవితం లభిస్తుందని తెలిపారు.

గుర్తింపు పొందిన పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో గురువారం సాయంత్రం సాధారణ ఎన్నికలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్వో వెన్నెల శ్రీను సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో వెన్నెల శ్రీను మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆఫ్ ఇండియా వారు ఈనెల 16వ తేదీన సార్వత్రిక ఎన్నికలు 2024 నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఏప్రిల్ 18వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, నామినేషన్లకు తుది గడువు ఏప్రిల్ 25వ తేదీ వరకు ఉంటుందని, నామినేషన్ల స్క్రుటిని ఏప్రిల్ 26వ తేదీ జరుగుతుందని, అభ్యర్థులు నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు ఏప్రిల్ 29వ తేదీ వరకు గడువు ఉంటుందని, మే 13వ తేదీన పోలింగ్ జరుగుతుందన్నారు, జూన్ 4వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని, జూన్ 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగియనుందని వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నాలుగో విడతలో ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ జరుగుతుందని, ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని విధాల సన్నద్ధం అవుతున్నామని తెలిపారు. నామినేషన్ స్వీకరణకు పది రోజుల ముందు వరకు ఫామ్-6 దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని, కొత్తగా ఓటు హక్కు నమోదు అవుతున్న వారు, ఎక్కడా ఓటు లేని వారి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫామ్ -7 కు సంబంధించి ఏవైనా తొలగింపులు చేయాలంటే సీఈవో కార్యాలయానికి పంపించి అనుమతి తీసుకున్న తర్వాత తొలగింపులు చేయడం జరుగుతోందని తెలిపారు. ఫామ్-6 దరఖాస్తుల పరిశీలన అనంతరం ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. స్వీప్ యాక్టివిటీలో భాగంగా ఓటింగ్ శాతం పెంచడంపై నెలరోజులపాటు యాక్షన్ ప్లాన్ ఇవ్వడం జరిగిందని, ఓటు హక్కు వినియోగించుకోవడం, ఓటు నమోదైన వారు నిష్పక్షపాతంగా ఓటు వేయడంపై అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఓటు హక్కు వినియోగించుకోవడంపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమీషన్ సూచనల మేరకు తాగునీరు, మెడికల్ సౌకర్యం, ర్యాంప్, లైట్స్, ఫ్యాన్స్, తదితర అన్ని రకాల సదుపాయాలను కల్పించడం జరుగు తోందన్నారు. గత ఎన్నికల్లో 90 శాతం కన్నా ఎక్కువగా ఓటింగ్ జరిగిన, మైనస్ 10 శాతం కన్నా తక్కువగా పోలింగ్ జరిగిన, లా అండ్ ఆర్డర్ సమస్యలు లాంటి క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను గుర్తించడం జరిగిందని వివరించారు. ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలు, రిసెప్షన్ సెంటర్ లను అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు, ఏప్రిల్ 12వ తేదీన ఈవీఎం మొదటి రాండమైజేషన్, మే ఒకటో తేదీన ఈవీఎం రెండవ రాండమైజేషన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుం దన్నారు. ఇందుకు సంబంధించి పోలింగ్ పర్సనల్‌కు శిక్షణ కార్యక్రమాలు ఏప్రిల్ నాలుగో తేదీ నుంచి 10వ తేదీ లోపు పూర్తి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, డీలర్లు, వాలంటీర్లు,రాజకీయ పార్టీలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొన కుండా చర్యలు తీసుకున్నామన్నారు. నియోజక వర్గంలోని ఆరు మండలాల తహసిల్దార్లు ఎంపీడీవోలు పోలీస్ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు న్యాయం జరుగుతుందనే టీడీపీలో చేరాం

విశాలాంధ్ర-కొత్త చెరువు: టీడీపీ తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకాలతో పేదలకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో సుమారు 200 వైసీపీ కుటుంబాలు టీడీపీలోకి చేరాయి. గురువారం కొత్త చెరువులోని బీసీ కాలనీలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి సమక్షంలో దాదాపు 200 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు. వీరికి టిడిపి కండువా వేసి వారు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వ విధానాలతో జనం బాగా విసిగిపోయారని, పెద్ద సంఖ్యలో టీడీపీవైపు ప్రతి ఒక్కరు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు టిడిపికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో టీడీపి అభ్యర్థి అత్యధిక మెజార్టీతో పల్లె సింధూర రెడ్డి గెలుపొందడం ఖాయమని ఆయన తెలిపారు. జగన్ రెడ్డి బటన్ నొక్కి పేదల బతుకులు సర్వనాశనం చేశారని మండిపడ్డారు. మళ్లీ జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తే దోపిడి రాజ్యం కొనసాగడం ఖాయమని భావించి ప్రజలు భారీ సంఖ్యలో తెదేపా వైపు వస్తున్నారని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే తమ పిల్లల భవిష్యత్తు బాగుంటుందని అందుకు సమర్ధవంతమైన సరైన నాయకుడు చంద్రబాబే అని ప్రతి ఒక్కరూ ఆలోచించి టిడిపి వైపు అడుగులు వేస్తూ ఆ పార్టీనీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు మొగ్గు చూపుతున్నట్లు మాజీ మంత్రి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో తెదేపా, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు పుట్టపర్తి నియోజకవర్గం అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, శివ, స్వర్ణలత, కిరణ్, రాహుల్, డిపో భాస్కర్, సుబ్రహ్మణ్యం, విశ్వనాథ్, కట్లమండి బాష, మాధవి, రాధమ్మ, నాగేంద్ర ప్రసాద్, సబిరా, విజయ్, గుర్రప్ప, శ్రీరాములు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసింది మేమే.. చేయబోయేది మేమే

- దోచుకోవడం, దాచుకోవడమే వైసీపీ నైజం

విశాలాంధ్ర-గోరంట్ల: గతంలో అభివృద్ధి చేసింది మేమే, మళ్లీ అభివృద్ధి చేయబోయేది మేమే అంటూ బిజెపి, జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థిని పెనుకొండ సవిత అన్నారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని ఎస్ఎల్వి ఫంక్షన్ హాల్ నందు టీడీపీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సవితతో పాటు పెనుకొండ నియోజకవర్గం అబ్జర్వర్ నరసింహారావు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేను పక్కా లోకల్ అని గెలిచినా ఇక్కడే ఉంటానని ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాసేవ చేసే నాయకుడికి ఆ ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు పెనుగొండ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయాలని తపనతో కృషి చేయడం జరుగుతుందన్నారు. పక్క మండలమైన చినమత్తూరు మండలం వీరాపురంలో మాదిరిగా వలస పక్షులు వస్తుంటారు, పోతుంటారు అభివృద్ధి చేసేది టీడీపీయేనని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి నిర్మల కిష్టప్ప మాజీ ఎమ్మెల్యే బీకే పార్థసారథి చేసిన అభివృద్ధి ఎక్కడ చూసినా కనబడుతుందని టీడీపీ అభివృద్ధి సంక్షేమం సాధ్యమవుతుందన్నారు, వైసిపి దౌర్జన్యాలు అవినీతి అక్రమాలు బెదిరింపులు ఎక్కువయ్యాయని ఎవరు భయాందోళన గురికావాల్సిన అవసరం లేదని, తాను ఎప్పుడూ అండగా ఉంటానన్నారు టీడీపీలో ఎలాంటి గ్రూపులు లేవని, అందరం ఒక్కటే కులాలు వేరైనా అజెండా ఒక్కటేనన్నారు. నాలుగున్నర ఏళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి చేయలేదని టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధి ఉందని సవాల్‌విసిరారు. టీడీపీలో ఇన్చార్జ్ ఎవరూ లేరని, నన్ను డైరెక్టుగా కలవచ్చని ఏ పని అయినా చేసుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని, తెలుగుదేశం పార్టీలో గ్రూపులు కూడా లేవని అన్ని గ్రూపులు ఒక్కటై మన అజెండా ఒక్కటే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ను చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ప్రతి ఒక్కరూ సైనికుడిలా కష్టపడాలని తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని కోరారు. మండల కన్వీనర్ సోమశేఖర్ మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి మాజీ ఎంపిటిసి విజయ శేఖర్ మాజీ సర్పంచ్ కమ్మవారిపల్లి సుధాకర్ రెడ్డి టిడిపి జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్ రాయల్ మాజీ ఉపసర్పంచ్ సుబ్బరాయుడు సర్పంచ్ నరసింహమూర్తి మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి చింతా గోపాల్ రెడ్డి జనసేన నాయకులు సురేష్ వెంకటేష్ సోమశేఖర్ బిజెపి ఎస్సీ సెల్ నాయకులు నరసింహులు టిడిపి మాజీ మండల కన్వీనర్ పుల్లేరు సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, రవి నాయక్, మాజీ సర్పంచ్ నరేష్ విజయ శేఖర్ బచ్చా అశోక్, అచ్యుతరెడ్డి, కమలాకర్, జయరాం, శ్రీనివాసులు, బూదిలిధను, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల అభివృద్ధి

విశాలాంధ్ర- రాప్తాడు: టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని టిడిపి మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి అన్నారు. మండలంలోని బుక్కచెర్ల గ్రామంలో గురువారం సాయంత్రం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మినీ మేనిఫెస్టో గురించి ఇంటింటా తిరుగుతూ కరపత్రాలను ప్రజలకు మంచి వాటి గురించి వివరించారు. టిడిపిని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఓటరు ముందుకు రావాలని కోరారు. మాజీ మంత్రి పరిటాల సునీతను ఎమ్మెల్యేగా గెలిపించి చంద్రబాబును సీఎంగా చేద్దాం అన్నారు వైసిపిని సాగనంపి టిడిపిని అధికారంలోకి తెద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా, ఎర్రగుంట నారాయణస్వామి, పంపు ఇంద్ర, గంగలకుంట రమణ, కృష్ణ, సర్పంచులు సాకే తిరుపాలు, ఉజ్జినప్ప, నాయకులు బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గోపాల్, ముత్యాలు, గేట్ సత్తి తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన వైసీపీ సీనియర్ నాయకులు

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి కాలనీలో ఉన్న బేల్దారి ఒలిపి రాజు కూతురి వివాహ ముహూర్తానికి వైసీపీ సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు హాజరై వధువుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేరంగుల శివశంకర్, రాజశేఖర్, మంజుల రాముడు, రోషిరెడ్డి, మాబుహుస్సేన్, వెంకటేష్, మహేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణం లోని అంబేద్కర్ సర్కిల్ లో ఆటో డ్రైవర్ లకు, కొత్త పేట వీది, దర్గా మెయిన్ రోడ్ ,వరకు ఇంటింటికీ వెళ్లి భవిష్యత్తు గ్యారంటీ ,సూపర్ సిక్స్ ,పతాకాలపై గురువారం ప్రచారం నిర్వహించిన తెదేపా అభ్యర్థి సవితమ్మ, మన నియోజక వర్గానికి కియా పరిశ్రమ, బెల్ కంపెనీ,గొల్ల పల్లి రిజర్వాయర్, రిజర్వాయర్ నుంచి పెనుకొండ కి పైప్ లైన్ ద్వారా త్రాగునీటి పథకం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదని మరల ముఖ్య మంత్రిగా చేసుకొందామని, లోకల్ అభ్యర్థి ఐన సవితమ్మ ను ఎమ్మెల్యే గా గెలిపించాలని, సైకిల్ గుర్తు కు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించిన తెదేపా నాయకులు కార్యకర్తలు, నాయకులు శ్రీరాములు యాదవ్, జఫ్రుల్లాఖాన్, షౌకత్, దాదు,రఘు,ఖన్నా కతికెరా, ఇందాద్, నారాయణ స్వామి, రాదా, తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయంతో ఆలయ అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం: ఆలయ హుండీ ద్వారా వచ్చిన ఆదాయంతో ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశలో కృషి చేస్తామని దేవాదాయ శాఖ జిల్లా అధికారి నరసింహారాజు, ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నాడు దుర్గమ్మ తల్లి ఆలయంలోనూ, పాండురంగ స్వామి ఆలయంలోనూ హుండి లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. దుర్గమ్మ తల్లి ఆలయం ద్వారా అక్టోబర్ 2023 నుండి మార్చి 2024 వరకు 5 నెలలకు గాను ఏడు లక్షల 42 వేల 900 రూపాయలు ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పాండురంగ స్వామి దేవాలయంలో హుండీ లెక్కింపులో 49వేల 50 రూపాయలు రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రామశాస్త్రి, గ్రామీణ బ్యాంకు సిబ్బంది, ప్రణవ సాయి ఉన్నత పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లపై సస్పెన్షన్ వేటు

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని సంజీవనగర్ సచివాలయంకు చెందిన వాలంటీర్లు అమూల్య, నాగసులోచన నందలపాడు సచివాలయంకు చెందిన మల్లేశ్వర్ రెడ్డి, గాంధీనగర్ సచివాలయంకు చెందిన దాదా పీర్‌లను ఎన్నికల నియమావళి ఉల్లంఘించి నందుకు సస్పెండ్ చేసినట్లు ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ రాంభూపాల్‌రెడ్డి చెప్పారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

విశాలాంధ్ర-డీహీరేహాళ్: మండల పరిధిలోని హీర్దేహాళ్ గ్రామ సమీపాన గురువారం అక్రమంగా ఇసుకను నింపుతున్న ట్రాక్టర్‌ను ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పట్టుకొని సీజ్ చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం అందడంతో హుటాహుటినా అక్కడికి చేరుకొని ట్రాక్టర్‌ను సీజ్‌చేసి, కేసునమోదు చేసినట్లు ఆయన తెలిపారు.